


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక : 142 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | మంగళవారం 27 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 142 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | TUE 27 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఎర్రకోటపై మువ్వన్నెల రెపరెపలు



### రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక

- గణతంత్ర దినోత్సవ పరేడ్ జాతీయ గర్వానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు
- పరేడ్ మన ప్రజాస్వామ్య బలాన్ని, వారసత్వ సంపదను చాటిచెప్పిందని ప్రశంస
- వేడుకల అనంతరం సంప్రదాయాన్ని పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచిన ప్రధాని
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మోదీకి ఘన స్వాగతం
- భారత భద్రతా వ్యవస్థల శక్తిసామర్థ్యాలు అద్భుతమని కొనియాడిన ప్రధాని

వివరాలు 2లో..

- రాష్ట్రపతి బగ్గీలో కర్తవ్యపథ్‌కు ద్రౌపది ముర్ము
- జాతీయ జెండానుఆవిష్కరించిన రాష్ట్రపతి
- 21 గన్ సెల్యూట్ గౌరవ వందనం
- ప్రత్యేక ఆకర్షణగా మోదీ తలపాగా





## కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

- ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చిని ప్రారంభించిన మంత్రి
- దేవుడు పెట్టే పరీక్షలను జయించే శక్తిని కూడా ఇస్తాడని ఉద్బోధ
- కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దామన్న లోకేశ్
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య

అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం

- మిగతా 2లో



## భారత్‌తో మాది చారిత్రక బంధం

### రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

- భారత రిపబ్లిక్ డే
- ప్రపంచంలోనే పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యాల మధ్య చారిత్రక బంధం ఉందన్న ట్రంప్
- భారతీయులకు విషెస్ చెప్పిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళతామని వెల్లడి

- మిగతా 2లో



## భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..

### తగ్గనున్న కార్ల ధరలు!

- విజయవంతమైన భారత్ ప్రపంచానికి ఎంతో మేలు చేస్తుందన్న ఈయూ అధ్యక్షురాలు
- భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి రంగం సిద్ధం
- ఈ ఒప్పందంతో 200 కోట్ల మందితో అతిపెద్ద మార్కెట్ ఏర్పాటు
- యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలు భారీగా తగ్గే అవకాశం

- మిగతా 2లో



## అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్

- భద్రతా దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్
- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్న అబ్దుల్ నజీర్
- 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడి

చరిత్రలో తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గణతంత్ర దిన వేడుకలను నిర్వహించారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకలు ప్రభుత్వ ప్రతిష్ఠను చాటేలా సాగాయి. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అధికారిక గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఇండియన్ ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, కర్నూల్ ఏపీఎస్పీ రెండో బెటాలియన్ సహా వివిధ భద్రతా దళాలు గవర్నర్‌కు గౌరవ వందనం అందించాయి.

వివరాలు 2లో..





## అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం



- ఈ వేడుకలు రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టాయన్న పవన్
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి విశ్వనగరం అవుతుందని ఆకాంక్ష
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటుందని హామీ

- మిగతా 2లో

## విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఆధ్వర్యంలో 'ఎట్ హోమ్'
- వివిధ రంగాల ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులతో సందడిగా లోక్ భవన్
- ఆత్మీయ పలకరింపులతో ఆహ్లాదకరంగా సాగిన కార్యక్రమం
- కట్టుదిట్టమైన భద్రత నడుమ ఘనంగా ముగిసిన తేనీటి విందు

- మిగతా 2లో



## బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?



### జోగి రమేశ్ పై వాసంశెట్టి ఫైర్

- కల్తీ మద్యం కేసులో బెయిల్ పై విడుదలైన జోగి రమేశ్
- ఏ ప్రమాణానికైనా సిద్ధమన్న రమేశ్
- అడ్డంగా దొరికిపోయి దొంగ ప్రమాణాలు చేస్తే ఎలాగన్న వాసంశెట్టి

- మిగతా 2లో



## చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

- కూకట్‌పల్లిలో మాంజా కారణంగా ఐదేళ్ల బాలిక మృతి
- ఇద్దరు కుమార్తెలతో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఘటన
- బాలిక మెడకు చుట్టుకుని కిందపడి అక్కడికక్కడే మృతి

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# బహుముఖ ప్రజ్ఞాశాలి పోతుకూచి

పోతుకూచి సాంబశివరావు బహుముఖ ప్రజ్ఞాశాలి. పద్య వచన గేయ కవిగా, రచయితగా, న్యాయవాదిగా, అనువాదకునిగా, పత్రికా రచయితగా, నటునిగా, నాటక కర్తగా, లఘు కవితా ప్రక్రియ ప్రారంభకునిగా, సాహితీ సంస్థల వ్యవస్థాపక బాధ్యునిగా, మహా సభల నిర్వాహకునిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా...ఇలా చెప్పుకుంటూ పోతే...అసమాన ప్రతిభ కనబరిచి, బహుముఖీన, అగణిత సేవలు అందించిన ప్రతిభా శాలి ఆయన. తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు గ్రామంలో పోతుకూచి నరసింహమూర్తి, సూరమ్మ దంపతులకు 1927, జనవరి 27వ తేదీన జన్మించాడు. ప్రాథమిక విద్య కోటిపల్లి, ఆలమూరు గ్రామాలలో, ఉన్నత పాఠశాల విద్య రామచంద్ర పురంలో, కళాశాల విద్య కాకినాడలో చదివాడు. హైదరాబాదులో ఎల్.ఎల్.బి. చదివి న్యాయవాదిగా వృత్తిని కొనసాగించాడు. కథా రచయితగా దాదాపు 350 కథలు వ్రాశాడు. అయన కథలు ఆంధ్రపత్రిక, కిన్నెర, యువ, ఆంధ్రప్రభ, పుస్తకం, కృష్ణాపత్రిక, ఆంధ్రప్రదేశ్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, అనామిక, చిత్రగుప్త, భారతి, తెలుగు స్వతంత్ర మొదలైన పత్రికలలో ప్రచురింప బడ్డాయి. ఈ కథలు సాంబశివరావు కథలు (6 సంపుటాలు), శేఖరం కథలు, ఏడుప్రశ్నలు, కొత్త విలువల బ్రతుకు, పోతుకూచి కథలు, ఎదురు ప్రశ్నలు, నవకథంబం, మందారాలు, విక్రమ, వేదప్రియ, హైదరాబాదులో, బ్రతుకుల పతనం పేర్లతో పుస్తక రూపంలో వెలువడ్డాయి. అయన కథలు హిందీ, కన్నడ, తమిళ, రష్యన్, జర్మనీ, ఆంగ్ల భాషల్లోకి అనువదించ బడ్డాయి. ఇతని కథలపై చలం ప్రభావం కనిపిస్తుంది. అయన ఐదు నవలలు వ్రాశాడు. "అన్వేషణ" నవలకు మద్రాసు తెలుగు భాషాసమితి నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. ఆధునికాంధ్రుల సాంఘిక జీవితాన్ని ఈ నవల చక్కగా చిత్రించింది. దీనిని మద్రాసు విశ్వవిద్యాలయం బి.ఎ.లో "ఉపవాచకం"గా నిర్ణయించింది. "ఉదయ కిరణాలు" నవల 1956లో ఆంధ్ర సచిత్రవార పత్రిక నడిపిన పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ నవల 1967లో రష్యన్ భాషలోకి అనువదించ బడింది. ఏడురోజుల మజిలీ శృంగార రసప్రధానమైన నవల. చలమయ్య షష్టిపూర్తి, నీరజ ఆయన ఇతర నవలలు. పోతుకూచి సాంబశివరావు స్వయంగా నటుడు. నాటకకర్త కూడా. అయన వ్రాసిన హంతకులు నాటకం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమిచే ఉత్తమ నాటకంగా ఎంపిక కాబడింది. "పల్లె కదిలింది" నాటకం ఆంధ్రదేశం నలుమూలలా ప్రదర్శించ బడింది. దొంగ-దొర, ఇదీ తంతు, ఏడు సున్నాలు, ప్రతి ధ్వనులు, పెళ్ళి పిలుపు, రెండు నాలికలు, అద్దెకొంపలో ఒక నెల, వన్ టూ త్రీ ఫోర్, ఏం ప్రేమలో ఏం గొడవలో, అంతరించే అంతరాలు, దీన్ దయాళ్‌గారి దేవుడిలో, సరిహద్దుల్లో, చుట్టాల రభస, అంత్య క్రియలు మొదలైనవి ఇతడు వ్రాసిన ప్రసిద్ధమైన నాటకాలు/నాటికలలో కొన్ని. ప్రతిధ్వనులు అనే నాటికల సంపుటి ప్రచురించాడు. పద్యకవిగా, వచనకవిగా, గేయకవిగా ప్రసిద్ధుడైనాడు. మొదటి పద్య రచన కాలేజీ పోటీలలో బహుమతి గెలుచుకొంది. రాసి-సిరా, అనురాగం - అను - రాగం, సాంబశివానందలహరి, పోతుకూచీయం, శిఖరాలు, అగ్నినాదాలు, చైతన్య కిరణాలు మొదలైన కవితా సంపుటాలు పదికి పైగా వెలువరించాడు. అనేక కవితా సంకలనాల్లో, కవి సమ్మేళనాల్లో ఆయన పాల్గొన్నాడు. అనేక పత్రికల్లో కవితలు వెలువడ్డాయి. ఇతర భాషా సాహిత్య కవితలను తెలుగులోనికి అనువాదం చేశాడు. చుక్కలు అన్న నూతన "లఘు కవితా ప్రక్రియ"ను ప్రారంభించిన గొప్పతనం ఆయనదే. అనువాదకుడిగా గొప్ప కృషి చేశాడు.ఆలిండియా రేడియో నిర్వహించిన "జాతీయ కవి సమ్మేళనం", గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన కవి సమ్మేళనాలలోని ఆంగ్ల కవితలు, కొంకణి, కన్నడ, ఒరియా, మరాఠీ, హిందీ, నేపాలీ కవితలు అనేకం తెలుగులోకి అనువదించాడు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన "ఆలిండియా అనువాదకుల వర్క్‌షాప్"లో ప్రముఖ పాత్ర వహించాడు. దక్షిణ భారత భాషలకు సంబంధించి సాహిత్య అకాడమి నిర్వహించిన అనువాదకుల వర్క్‌షాప్‌లలో కూడా పోతుకూచి ప్రముఖంగా నిలిచాడు. అమెరికా రీజనల్ ఆఫీస్ (మద్రాస్) వారికి సంబంధించిన 'వాట్ డూ యు నో అబౌట్ లేబర్' అన్న పుస్తకాన్ని తెలుగులోనికి అనువాదం చేశాడు. నేషనల్ బుక్‌ట్రస్ట్ వారి ఆంగ్ల బాల సాహిత్యాన్ని ఎక్కువ శాతం మేరకు తెలుగు లోకి అనువాదం చేసిన ఘనత ఆయనదే. కన్నడ రచయిత సి.కె.నాగరాజారావు రాసిన ప్రముఖ కన్నడ నాటకం 'సంకోలు బసవన్న' కూడా ఆంధ్రీకరించాడు. హిందీ భాషలో భీమసేన్ నిర్మల్ వ్రాసిన 'హిందీకి- అచ్ఛీ- కహా నియా'కు అనువాదం వెలువరించాడు. వచన కవితా రీతులను అనువాదాలతో సహా 1977లో ప్రచురించాడు. సాంబశివరావు కార్యక్రమాల నిర్వాహకుని గా పేరు తెచ్చుకున్నాడు.

హైదరాబాదు సాహిత్య సంస్థ నిర్మాణ దక్షుడిగానే కాకుండా "నవ్య సాహితీ సమితి, ఆంధ్ర విశ్వసాహితి" అనే సంస్థలను నెల కొల్పాడు. "అఖిల భారత తెలుగు రచయితల మహాసభ"లను తొలిసారిగా 1960లో హైదరాబాదులో, 1963లో రాజమండ్రిలోన, 1967లో తిరుపతి, 1969,1971లలో తిరిగి హైదరాబాదులోను ఘనంగా నిర్వహించాడు. 1965లో ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలు హైదరాబాదులో నిర్వహించాడు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు కార్యదర్శిగా పనిచేసి ఆసంస్థ వజ్రోత్సవాలు విజయ వంతంగా నడిపాడు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులలో ఒకడిగా ఉన్నాడు. ఇతనికి ఇతర సాహిత్య సంస్థలతో సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమి సభ్యుడిగా, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం సలహా సంఘ సభ్యుడిగా, ఆంధ్ర మహిళాసభ సాహిత్య నిర్వాహక మండలిలో సభ్యునిగా, కేంద్ర సాహిత్య అకాడెమి సలహా సంఘ సభ్యుడిగా సేవలను అందించాడు. 1959లో బరోడాలో జరిగిన అఖిల భారత రచయితల మహాసభలలో పాల్గొన్నాడు. 1961లో మద్రాసులో యునెస్కో ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణ భారతదేశం తరఫున పాల్గొన్నాడు. మారిషస్ దీవులలోని ఆంధ్రుల గురించి తెలుసు కోవడానికి, వారితో సాంస్కృతిక సంబంధాలను నెలకొల్పడానికి మారిషస్ సందర్శించాడు. సంపాదకునిగా, జర్నలిస్టుగా తనదైన ముద్ర వేశాడు. విశ్వరచన, విశ్వ, యూనిలిట్ మొదలైన పత్రికలను నడిపాడు. యువ కవులను, రచయితలను ప్రోత్సహించాడు. దక్కన్ క్రానికల్ ఆంగ్ల దినపత్రికలో 'ది తెలుగు వరల్డ్' అనే శీర్షికతో తెలుగు సంస్కృతి సాహిత్యాలపై అనేక వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రతిక (దినపత్రిక) లో 'న్యాయం', 'చట్టం' గురించి సామాన్యులకు అర్ధమయ్యేలా అందరికీ న్యాయం అనే శీర్షికతో పలు వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమి ప్రచురించే నాట్యకళ మాస పత్రికకు సహాయ సంపాదకత్వం వహించాడు. ఏ.పి.టైమ్స్ ఆంగ్ల పత్రికలో దాదాపు సంవత్సరం పైగా వివిధ సాహిత్య విషయాలు, సభలు, సమావేశాలు గురించి రిపోర్టింగ్ చేశాడు. 'సిటిజన్స్ ఈవినింగ్' అనే పత్రిక ద్వారా వారం వారం జ్యోతిష ఫలితాలు ఆంగ్లంలో ప్రచురించాడు.

## విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో 'ఎట్ హోమ్' కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సాంప్రదాయ తేనీటి విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాజ్యాంగ అధిపతులు, పరిపాలన, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖులు ఒకేచోట చేరడంతో ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమం ప్రారంభంలో పోలీస్ బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించగా, ఆహూతులందరూ గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పలువురు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేదికపై నుంచి కిందకు వచ్చి ఇతర అతిథులతో కలిసిపోయారు. స్వాతంత్ర్య సమరయోధులతో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పద్మ పురస్కార గ్రహీతలు, కళాకారులు, క్రీడాకారులతో ఆత్మీయంగా పలకరించారు. నేతల మధ్య సరదా సంభాషణలతో లోక్ భవన్ ప్రాంగణమంతా ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా లోక్ భవన్‌ను విద్యుత్ దీపాల అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న అధిపతులంతా ఒకేచోట చేరిన ఈ కార్యక్రమం, రాష్ట్రంలో పరిపాలన సామరస్యాన్ని ప్రతిబింబించింది. గత ఏడాది కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, గణతంత్ర స్ఫూర్తి గురించి పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ 'ఎట్ హోమ్' కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# ఎర్రకోటపై మువ్వన్నెల రెపరెపలు

ఢిల్లీ : గణతంత్ర వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంగరంగ వైభవంగా సాగాయి. రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము.. ముఖ్య అతిథులతో కలిసి సంప్రదాయ 'రాష్ట్రపతి బగ్గీ'లో కర్తవ్య పథ్కు చేరుకున్నారు.జాతీయ జెండాను ఆవిష్కరిం చిన అనంతరం, 21 గన్ సెల్యూట్తో గౌరవ వందనం స్వీకరించారు. ఈ ఏడాది యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించిం ది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పా ల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌రెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా. ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్లతో అది ఆకర్ష ణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్ర తిబింబించింది. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ! ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్సూ టస్కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు.

**ఆకట్టుకున్న సిందూర్**

'ఆపరేషన్ సిందూర్'లో వాడిన పలు స్వదేశీ ఆయుధ వ్యవస్థల ప్రదర్శన ఈ సారి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారి బ్యాటిల్ ఆరే ఫార్మాట్'లో మన సైన్యం ఈ కవాతు లో పాల్గొంది. అంటే యుద్ధ క్షేత్రంలో పాల్గొంటున్నట్లుగా మన ఆయుధాలు, నిఘా వ్యవస్థలు, బలగాలను ఈ పరేడ్లో ప్రదర్శించారు. 'ఆపరేషన్ సిందూర్' థీమ్తో రూపొందించిన భారత సైన్యం శకటం మరింత ఆకట్టుకుంది. త్రివిధ దళాల సమన్వయం ఎంత శక్తిమంతంగా ఉంటుందో చాటిచెప్పేలా దీన్ని రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ ఆయుధ వ్యవస్థలు, 300 కి.మీ. దూరం వరకు లక్ష్యాలను ఛేదించగలిగే 'సూర్యాస్త్ర' రాకెట్ లాంచర్ వ్యవస్థ, యుద్ధట్యాంకు అర్జున్ వంటివి ఈ పరేడ్లో ప్రదర్శించారు. కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్, శక్తిబన్ రెజిమెంట్, రెండు మూపురాల ఒంటెలు, జన్స్కార్ గుర్రాలు వంటివి తొలిసారిగా కవాతులో పాల్గొన్నాయి.

# రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక: ప్రధాని మోదీ

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలు "దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక" అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత ప్రదర్శితమయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. "గణతంత్ర దినోత్సవ పరేడ్, భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రదర్శించింది. ఇది మన దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో మనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని మోదీ మరో పోస్ట్‌లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు.పరేడ్ ప్రారంభానికి ముందు, ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరేడ్‌లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్‌లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలతో పాటు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్‌లో కనువిందు చేశాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా ప్రధాని మోదీ పరేడ్ ముగిశాక ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచారు. ఆయన చాలా దూరం నడుస్తూ, ఇరువైపులా ఉన్న ప్రేక్షకులకు అభివాదం చేశారు. ప్రధానిని చూసిన ప్రజలు 'భారత్ మాతా కీ జై', 'మోదీ-మోదీ' నినాదాలతో హోరెత్తించారు. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకుని, ఉత్సాహంగా ఆయనకు స్వాగతం పలికారు. చిన్నారులు కుర్చీలపైకి ఎక్కి మరీ ప్రధానిని చూసేందుకు ఆసక్తి చూపారు. కొంత దూరం నడిచిన తర్వాత, ప్రధాని తన వాహనంలోకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాజస్థానీ సంప్రదాయ తలపాగా, నెమలి ఈకల అలంకరణతో మోదీ తన ప్రత్యేకమైన వస్త్రధారణతో మరోసారి ఆకట్టుకున్నారు.

# అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని, ఈ కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన సోమవారం తన స్పందనను తెలియజేశారు.నేలపాడులోని పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని పవన్ పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని చక్కగా ప్రతిబింబించాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకల వేదికపై నుంచి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిందని కొనియాడారు.

భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు

- మొదటి పేజి తరువాయి

వేడుకల అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సామాజిక పెన్షన్లకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చి 63 లక్షల మందికిపైగా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చుతున్నట్లు వెల్లడించారు. 'దీపం' పథకం ద్వారా పేద మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థిక భారం తగ్గించామని తెలిపారు.ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని గవర్నర్ చెప్పారు. నీటి భద్రతను ప్రధాన విధానంగా తీసుకుని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం 'పొలం పిలుస్తోంది', 'రైతన్న మీ కోసం' వంటి కార్యక్రమాల ద్వారా నేరుగా మద్దతు అందిస్తున్నామని పేర్కొన్నారు.రవాణా రంగంలో రోడ్డు, రైల్వే, జల రవాణాకు సమాన ప్రాధాన్యం ఇస్తూ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని పూడ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధితో పాటు విశాఖను ఎకనామిక్ జోన్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీల అమలుతో వినియోగదారులపై భారం తగ్గించామని వివరించారు.

ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం, ప్లగ్ అండ్ ప్లే విధానం, టూరిజం పాలసీ 202429 అమలు, స్వచ్ఛ ఆంధ్ర సేఫ్ ఆంధ్ర కార్యక్రమాలు, అమరావతి క్వాంటమ్ వ్యాలీ, ఏఐ టెక్నాలజీపై దృష్టి వంటి అంశాలను గవర్నర్ ప్రస్తావించారు. 2047 'స్వర్ణ ఆంధ్ర' విజన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు.మొత్తంగా అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్రానికి కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టుగా, అభివృద్ధి, సంక్షేమాలపై ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబించేలా నిలిచాయి.

# కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జె బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.

# బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనపై ప్రస్తుత మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత... తాను తప్పు చేయలేదని, ఏ ప్రమాణానికైనా సిద్ధమని జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలపై సుభాష్ స్పందిస్తూ... "కేసులో అడ్డంగా దొరికిపోయి... దొంగ ప్రమాణాలు చేస్తే ఎలా?" అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జోగి రమేశ్ మంత్రిగా ఉండి, వీధి రౌడీలా వ్యవహరించారని మండిపడ్డారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత ఏ ప్రమాణానికైనా సిద్ధమని చెప్పడంపై వాసంశెట్టి సుభాష్ ఫైర్ అయ్యారు. "కల్తీ మద్యంతో పాటు అగ్రిగోల్డ్ కేసులో కూడా సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. బీసీ కార్డు వాడినంత మాత్రాన జోగి రమేశ్ అమాయకుడైపోతాడా అని నిలదీశారు. వైసీపీ చేసిన పాపాలకు దేవుడు వారిని 11 సీట్లకే పరిమితం చేశాడని సుభాష్ విమర్శించారు. జోగి రమేశ్ 83 రోజుల పాటు జైలులో ఉన్నారని, 8+3=11 అవుతుందని ఎద్దేవా చేశారు.

## చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

చైనా మాంజా కారణంగా మరో విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఐదేళ్ల బాలిక మాంజా కారణంగా ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు కుమార్తెలు ద్విచక్ర వాహనంపై కూకట్‌పల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివేకానందనగర్ హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక మెడకు చుట్టుకుంది. దాంతో ఆమె కిందపడిపోయింది. తీవ్ర గాయం కావడంతో బాలిక అక్కడకక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.చైనా మాంజా సాధారణ నూలు దారం కాదు. ఇది నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారవుతుంది. దానిపై గాజు ముక్కల పొడిని పూస్తారు. ఈ దారం పక్షుల రెక్కలను, మనుషుల నరాలను కోసేంత ప్రమాదకరంగా ఉంటుంది. ఇది తెగిపోయి ఎక్కడైనా చిక్కుకుంటే ప్రాణాంతకంగా మారుతుంది. తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా అమ్మకాలపై నిషేధం విధించినప్పటికీ, కొందరు రహస్యంగా విక్రయిస్తున్నారు.

## భారత్‌తో మాది చారిత్రక బంధం

భారత్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రభుత్వానికి, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా అమెరికా, భారత్‌ల మధ్య చారిత్రాత్మక బంధం ఉందని ఆయన కొనియాడారు. సోమవారం ట్రంప్ సందేశాన్ని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పంచుకుంది. "మీ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమెరికా ప్రజల తరఫున భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు" అని ట్రంప్ తన సందేశంలో పేర్కొన్నారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఏడాదిలో ఉమ్మడి లక్ష్యాల సాధనకు కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఆకాంక్షించారు. "రక్షణ, ఇంధనం, కీలక ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల్లో మన మధ్య బలమైన సహకారం ఉంది. క్వాడ్ వేదికగా బహుళస్థాయి భాగస్వామ్యంతో ఇరు దేశాలకు, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతోంది" అని రూబియో తన ప్రకటనలో వివరించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజుకు గుర్తుగా ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను చాటుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ పరేడ్, దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తారు.

## భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..తగ్గనున్న కార్ల ధరలు!

విజయవంతమైన భారత్... ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా మారుస్తుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ అన్నారు. భారత్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, భారత్‌తో చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం ఖరారు కానున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన ఆమె, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో కలిసి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.రేపు ప్రధాని మోదీతో జరగనున్న శిఖరాగ్ర సమావేశంలో భారత్, 27 దేశాల యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్టీూ)పై చర్చలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఒప్పందాన్ని "అన్ని ఒప్పందాలకూ తల్లిలాంటిది" (ఎశ్రీష్ట్రవతీ శీట ఖశ్రీశ్రీ సఝశ్రీం) అని, "చరిత్రాత్మక ఒప్పందం" అని ఉర్సులా గతంలో అభివర్ణించారు. ఈ ఒప్పందం ద్వారా దాదాపు 200 కోట్ల జనాభాతో కూడిన అతిపెద్ద మార్కెట్ ఏర్పడుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగో వంతు అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్... భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇరుపక్షాల మధ్య వస్తు వాణిజ్యం 135 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ వాణిజ్య ఒప్పందం కోసం 2007లో చర్చలు ప్రారంభమైనా, 2013లో నిలిచిపోయాయి. 2022లో ఈ చర్చలను తిరిగి ప్రారంభించారు.

ఈ ఒప్పందంలో భాగంగా యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను భారీగా తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 110శాతం వరకు ఉన్న పన్నును తొలుత 40 శాతానికి, ఆ తర్వాత దశలవారీగా 10 శాతానికి తగ్గించనున్నట్లు సమాచారం. ఇది వోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి లగ్జరీ కార్ల కంపెనీలకు భారత మార్కెట్‌లో ప్రవేశాన్ని మరింత సులభతరం చేస్తుంది. దీంతో భవిష్యత్తులో యూరప్ కార్ల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# రోడ్ సేఫ్టీ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీస్ శాఖ



రంపచోడవరంలో రిపబ్లిక్ డే సందర్భంగా ప్రత్యేక అవగాహన స్టాల్ ఏర్పాటు

**గంగవరం/ రంపచోడవరం,పెన్ పవర్, జనవరి 26:**పోలవరం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక అవగాహన స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా రోడ్ సేఫ్టీ మరియు సైబర్ క్రైమ్ అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న ప్రాంతాలను పోస్టర్ల ద్వారా వివరించారు. గత సంవత్సరం 2025లో రోడ్డు ప్రమాదాల కారణంగా సుమారు 112 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రమాదాల తీవ్రతను తెలియజేసే చిత్రాలు, ప్రమాదాలకు ప్రధాన కారణాలు, రహదారి భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలను పోస్టర్ల రూపంలో ప్రదర్శించి వాహనదారులను అప్రమత్తం చేశారు.అలాగే



సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. నకిలీ లోన్ యాప్?లు, ఆన్?లైన్ ట్రేడింగ్ మోసాలు, హానికరమైన ఏపీకే ఫైళ్లు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, జాబ్ స్కాంలు వంటి వాటి ద్వారా ప్రజలు ఎలా మోసపోతున్నారో వివరించారు. సైబర్ నేరాల బారిన పడిన వారు వెంటనే సైబర్ హెల్ప్?లైన్ నంబర్ 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ ను జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్ అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా పలువురు ప్రజా ప్రతినిధులు సందర్శించగా రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ గంగవరం ఎస్సై వెంకటేష్ తదితరు లు అధికారులకు వివరించారు. అనంతరం పోలీస్ శాఖ తరపున వాహనదారులకు 30 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే రంపచోడవరం అంబేద్కర్ సెంటర్ నుండి రోడ్ సేఫ్టీ అవగాహన వాహన ర్యాలీ నిర్వహించి, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నియమాలు పాటించి తమ ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రోడ్ భద్రతా నియమాలు, వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా పోలీస్ సేవలకు సంబంధించిన పాంఫ్లెట్లు కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎన్. సన్యాసి నాయుడు, ప్రసాద్, డీ. నరసింహ మూర్తి వా. గౌరీ శంకర్ , సబ్ ఇన్స్పెక్టర్లు వి. వెంకట్రావు, వెంకటేష్, షరీఫ్ , శ్రీనివాసరావు ,తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న అడ్డతీగల ఎం.పీ.డీ.వో...

**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి 12:** స్థానిక మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఏ.వి.వి కుమార్ ఎం.పీ.డీ.వో అడ్డతీగల ఉత్తమ సేవా పురస్కారం ఐటీడీఏ పీవో చేతుల మీదగా అందుకున్నారు. ఈ పురస్కారంతో ఆయన మరింత రెట్టింపు బాధ్యతతో మండలానికి కృషి చేస్తానని సందర్భంగా అన్నారు. ఆయన కార్యాలయం సిబ్బంది ఎంపీడీవో కుమార్ కుఅభినందనలు తెలియజేశారు.



## ఉత్తమ సేవలకు ఏపీజీబీ చింతూరు మేనేజర్ కు ఘన గౌరవం





**చింతూరు, పెన్ పవర్ జనవరి 26:**గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు చింతూరు శాఖ మేనేజర్(కు ఉత్తమ సేవలకుగాను జిల్లా స్థాయి అవార్డు ప్రదానం చేశారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు.
బ్యాంకింగ్ రంగంలో వినూత్న సేవలు అందిస్తూ, గ్రామీణ ప్రజలకు ఆర్థిక సహాయం అందించడంలో విశేష కృషి చేసినందుకు గాను ఈ గౌరవం దక్కింది. ముఖ్యంగా రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులకు రుణాల పంపిణీలో చురుకుగా వ్యవహరించి, ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పాటు అందించినందుకు అధికారులు ప్రశంసలు కురిపించారు.
ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ, ప్రజల సహకారం, బ్యాంకు సిబ్బంది సమిష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులో కూడా బ్యాంకు సేవలను మరింత విస్తరించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, బ్యాంకు సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

## త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం - దేశాభివృద్ధికి అందరం కృషి చేయాలి



ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్

**రంపచోడవరం, పెన్ పవర్ జనవరి26 :**మన దేశ స్వాతంత్ర్యం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమని, వారి ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా పనిచేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ అన్నారు.
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ఆయన మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సాధించామని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చి ప్రజాస్వామ్యానికి పునాది వేసిందని తెలిపారు.భారత రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించబడుతున్నాయని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన వివరించారు. గిరిజనుల అభ్యున్నతిని లక్ష్యంగా ఐటీడీఏలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా మారుమూల గ్రామాలకు రహదారులు, వైద్య సేవలు, త్రాగునీరు, విద్య, సెల్?ఫోన్ నెట్?వర్క్ వంటి మౌలిక వసతులు అందుతున్నాయని తెలిపారు. ఐటీడీఏ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్యక్రమానికి హాజరైన వారికి ప్రాజెక్టు అధికారి చేతుల మీదుగా చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఓ జనరల్ డీఎన్?వీ రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, ఐటీడీఏ పరిపాలనాధికారి ఎర్రంశెట్టి రాజు, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి కోటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ ఐ. శ్రీనివాసరావు, పీహెచ్?ఓ దేవదానం, డిప్యూటీ ఈఈలు చైతన్య, నాగరాజు, ఎస్?ఓటీ మార్తమ్మ, సూపరింటెండెంట్లు బి. కిషోర్, జీసీసీ డీఎం విజయ్ శ్రీ, ఏపీడీ శ్రీనివాసరావు, డీఎంహెచ్?వో పి. సరిత, డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం. చిన్ని బాబు, ఏఈ మహేశ్వరరావుతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## దేశభక్తుల సేవలు అమోఘం. సత్యనారాయణ.

**గోపాలపురం ,పెన్ పవర్, జనవరి 26.** దేశ స్వాతంత్రం కోసం పోరాటాలు చేసిన మహోన్నతమైన వ్యక్తుల సేవలు అమోఘమని గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్వి సత్యనారాయణ కొనియాడారు. 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. ఏఎంసి కార్యాలయం వద్ద కార్యదర్శి సత్యనారాయణ, స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారి రాజ్ మనోహర్, తహసిల్దార్ కార్యాలయం వద్ద సాయి ప్రసాద్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధాన అధ్యాపకురాలు పద్మ తదితరులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పిటిసి కే లలిత, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్లపాటి రాము తదితరులు ఈ కార్యక్రమాలలో హాజరయ్యారు. అలాగే మండలంలోని ప్రభుత్వ, ప్రభుత్వ ఇతర పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల వద్ద అధికారులు జెండా ఆవిష్కరించగా ఆయా పార్టీల నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరిగిన కార్యక్రమానికి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పడమటి శ్రీను, పోసిన గణపతి, చిట్యాల గ్రామ టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. అలాగే పెద్దాపురం ప్రభుత్వ పాఠశాల వద్ద జరిగిన గణతంత్ర వేడుకలకు గ్రామ ప్రముఖులు కొర్లపాటి అన్నవరం, గన్నిన మురళి, గన్నిన రామారావు తదితరులు హాజరయ్యారు.

## బూరుగుపూడి గ్రామ సచివాలయంలో77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**కూటమి నాయకులు జెండా ఆవిష్కరణ..**

**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 26:** కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామ సచివాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించరు. అనంతరం కూటమి నాయకులు మహనీయులను స్మరించుకుంటూ వారి త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వచ్ఛ స్వతంత్రం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బూరుగుపూడి సొసైటీ చైర్మన్ కంటే కేశవరావు, జనసేన నాయకులు శ్రీను, నాగార్జున, ముని, సెక్రెటరీ జె రాజు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వీరులను స్మరించుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత

**రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 26:**భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను ప్రతి భారతీయుడు ఎప్పటికప్పుడు గుర్తుంచుకోవాల్సిన బాధ్యత ఉందని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలు, గిరిజనులకు ప్రత్యేక హక్కులు, ఉద్యోగాలు మరియు రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించబడినట్లు తెలిపారు.ఏజెన్సీ ప్రాంత ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి ఎం.సావిత్రి, తాసిల్దార్ పి.బాలాజీ, డిప్యూటీ తాసిల్దారులు త్రిమూర్తులు, శివ, జిలాని, సత్యనారాయణ, సునీత, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మహనీయుల త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం. సర్పంచ్ నాగరాజు.





**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, జనవరి 26.** భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం భారత్ అని నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం తెలికిచర్ల గ్రామ సర్పంచ్ బండి నాగరాజు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా పాలన జనవరి 26 నుండి వచ్చిందన్నారు. సొంత రాజ్యాంగం కలిగి చట్టాలను రూపుదిద్దుకోవడంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు. రాజ్యాంగ రచన సంఘం సభ్యులు పలు దేశాల్లో పర్యటించి అక్కడ రాజ్యాంగాలను పరిశీలించి అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించారని కొనియాడారు. అయితే బ్రిటిష్ వారి నుండి మనకు స్వాతంత్రం రావడానికి ఎంతో మంది దేశభక్తులు తమ ధన, ప్రాణాలను పణంగా పెట్టారని గుర్తు చేశారు. అటువంటివారిని ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మంజూరైన ఉచిత గ్యాస్ సిలిండర్లను 13 మంది లబ్ధిదారులకు అందజేశారు. తమ గ్రామస్తులకు ఈ ఉచిత గ్యాస్ పొయ్యిలు అందించడానికి కృషి చేసిన రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి, స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కళాకారులు బాసం శెట్టి రాంబాబు, సత్యనారాయణ లను కూటమి ఖాళీ నాయకులు ఘనంగా సన్మానించారు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు శంకర రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు రుద్ర శ్రీనివాస్, బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులు బాసంశెట్టి కృష్ణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ వీరమల్ల అనిల్ కుమార్ ఏఎంసీ డైరెక్టర్ ఆకుల శ్యామ్ కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యుత్తమ రాజ్యాంగంఅభివృద్ధి చెందిన దేశం




✸ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బిజెపినేతలు.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి26.** ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలను అట్టడుగు ప్రజలకు సైతం అందేలా ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని నిర్మాణం చేసుకోవడం జరిగిందని పలువురు బిజెపి నేతలు పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం, రాజ్యాంగ నిర్మాణం కోసం శ్రమించిన నేతలకు నివాళులర్పించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తాడేపల్లిగూడెం భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు మాట్లాడుతూ ఎంతోమంది దేశ స్వాతంత్రం కోసం పోరాడారని, సుపరిపాలన కోసం డాక్టర్ అంబేద్కర్ ఆంటీ మహనీయుల ఆధ్వర్యంలో ఉత్తమ రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాల సరసన అగ్రగామి దేశంగా భారతదేశాన్ని నిలిపిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిదేనని కొనియాడారు. బిజెపి ఓ బి సి మోర్చ జోనల్ ఇంచార్జ్ అయినం బాలకృష్ణ మాట్లాడుతూ ఎందరో త్యాగాలు ఫలితంగా వచ్చిన స్వాతంత్రాన్ని సామాన్య ప్రజలకు చేరువ చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషి అపూర్వమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో ప్రపంచంలోనే ఉత్తమ రాజ్యాంగాన్ని రూపు కల్పన చేసి కులమత వర్గ విచక్షణ లేని వ్యవస్థ నిర్మాణానికి కృషి చేయడం జరిగిందన్నారు. బిజెపి జిల్లా మీడియా ఇంచార్జ్ నరిసే సోమేశ్వర మాట్లాడుతూ దేశ స్వాతంత్రానంతరం రాజ్యాంగ నిర్మాణం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు రాజేంద్ర ప్రసాద్ వంటి మహనీయులు ప్రపంచంలోని రాజ్యాంగాలను పరిశీలించి అత్యుత్తమైన రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని పేర్కొన్నారు. మహిళలందరికీ నివాళులర్పించారు. ఈ రాజ్యాంగ స్ఫూర్తితో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. అగ్రదేశాల సరసన నిలుపుతున్నదని కొనియాడారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల స్ఫూర్తిగా అనుగుణంగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. స్వాతంత్ర ఫలాలను అట్టడుగు వర్గాల ప్రజల వరకు అందించి దేశాన్ని అగ్ర దేశంగా రూపొందించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రపంచ దేశాల ప్రశంసలను అందుకుంటుందన్నారుబిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం చేస్తున్న బహుముఖ అభివృద్ధి అందరికి కనబడుతోందన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ రంగాల అభివృద్ధి ప్రదర్శన అందరిని ఆకట్టుకుంటోశీదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, ఓబీసీ మార్చు నాయకుడు ఇమ్మంది బెనర్జీ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు,కావ్య రెడ్డి, కార్యదర్శులు కసిరెడ్డి నాగ దుర్గ, ఉపాధ్యక్షులు చెరుకూరి గంగాధర రావు, తుమరాడ చిన్న, పోతిరెడ్డి రాజారావు,రొక్కాల నాగబుజ్జి,అరుమైనాధన్,ఓబిసి మోర్చా జిల్లానాయకులు మారిశెట్టి నరసింహ మూర్తి,సన్నిధి లక్ష్మి దుర్గ,పిన్నింటి రామకృష్ణ, సిరిగినీడి పాండురంగరావు, రూరల్ నాయకులు రెడ్డి సత్యనారాయణ, పెంటపాడు మండల ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల అంజి తదితరులు పాల్గొన్నారు.

## కడియద్ద జిల్లా పరిషత్ స్కూల్ లో 77వ గణతంత్ర వేడుకలు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 26.** కడియద్ద జిల్లా పరిషత్ స్కూల్ లో 77వ గణతంత్ర వేడుకలు. మన దేశాన్ని ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలబెడతామని, రాజ్యాంగ విలువలను కాపాడదాం అని డైమండ్స్ డైరెక్టర్ లయన్ కొత్త సుభద్ర..అన్నారు. కడియద్ద జిల్లా పరిషత్ హైస్కులు లో తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు సౌజన్యం తో గణతంత్ర వేడుకల సామాన్లు. మిఠాయి లు అందించారు ప్రధాన ఉపాధ్యాయరాలుగా.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ నాయకులు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ మనం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న. ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి 'గణతంత్ర రాజ్యంగా' అవతరించింది. అందుకే ప్రతి ఏటా ఈ రోజును మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం.అని విద్యార్థుల చే జాతీయ ప్రతిజ్ఞ చేయించారు. అందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లోఉపాధ్యాయు లు సుబ్బలక్ష్మి విశ్వేశ్వరరావు.నాగ లక్ష్మి ప్రసాద్, విజయ శ్రీ లయన్ ఇంద్రవాణి కొత్త ఉమా మహేశ్వరీ. పుల్లా రావు లియో సుంకర ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ తహసిల్దార్ రమేష్ కుమార్ కు ఉత్తమ సేవా అవార్డు



**ఏలూరు జనవరి 26 పెన్ పవర్:** జేఏసీ అమరావతి అధ్యక్షులు, ఏలూరు డీప్యూటీ తహసీల్దార్ రమేష్ కుమార్ కు రిపబ్లిక్ డే సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ చేతులు మీదుగా ఉత్తమ సేవ ఆఫీసర్ గా ప్రశంస పత్రం, అభినందనలు తో షిల్డ్ బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా డీలర్స్ సంఘం శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 77 వ గణతంత్రదినోత్సవం వేడుకలు



**ఏలూరు జనవరి 26 పెన్ పవర్:** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 77 వ గణతంత్రదినోత్సవం రిపబ్లిక్ డే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడిప.గో. జిల్లాగ్రంథాలయసంస్థ కార్యదర్శి ఎమ్. శేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప.గో. జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ జుత్తుగ.నాగరాజు ముఖ్యఅతిథి గాపాల్గొన్నారు.ముందుగా స్వాతంత్ర్యసమరయోధులు, భారతదేశానికి స్వాతంత్ర్యం నుఅందించినమహనీయులు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్,జాతిపితమహాత్మాగాంధీజీ చిత్రపటంలకుపూలలు మాలవేసి నివాళులర్పించారు. తదుపరి చిన్నారులు, విద్యార్థులతో వందేమాతరంగీతాలాపన చేయించారు. కార్యదర్శి శేఖర్ బాబు జాతీయ పతాకావిష్కరణచేసినారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ స్వీట్స్ పంచిపెట్టారు.చైర్మన్ మరియు కార్యదర్శి పాల్గొన్న వారందరికీ గణతంత్రదినోత్సవం శు భాకాంక్షలుతెలియజేసారు

## మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వై రామవరం, పెన్ పవర్, జనవరి 26:** వై రామవరం మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో జాతీయ జెండాను ఎగురవేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని వక్తలు తెలిపారు. ఉత్తమ సేవలు కనబరిచిన పలువురు ఉద్యోగులకు అధికారులు ప్రశంసా పత్రాలతో సత్కరించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు.

## దేశ పురోగతికి మేక్ ఇన్ ఇండియా ఎంతో కీలకం






✸ ఏపీ నిట్ డీన్ డాక్టర్ రవికిరణ్ శాస్త్రి
✸ ఏపీ నిట్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 26.** దేశ పురోగతికి మేక్ ఇన్ ఇండియా ఎంతో కీలకమైనదని ఏపీ నిట్ డీన్ రెసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి తెలిపారు. ఏపీ నిట్ లోని పరిపాలనా భవనం వద్ద గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి డాక్టర్ రవి కిరణ్ శాస్త్రి మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాలను బీఆర్ అంబేద్కర్ పరిశీలించి భారత దేశ పౌరులందరికి సమన్యాయం కల్పించే విదంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన చట్టాలను ప్రతి ఒక్కరు గౌరవిస్తు స్వాతంత్ర ఫలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పతనమని తెలిపారు ఎందరో అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, ఆ మహనీయుల స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే సృజనశీల ఆలోచనలకు పదునుపెడితే అద్భుతమైన ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటాయని, ఆ దిశగా ప్రతి విద్యార్థి కృషి చేసి మేక్ ఇన్ ఇండియా స్వప్నం సాకారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం వివిధ పోటీల్లో రాణించిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలను అందజేశారు. ముందుగా రవి కిరణ్ శాస్త్రి జాతీయ జెండాను ఎగరవేసి, సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్. డీన్, ఆచార్యులు, డాక్టర్ శీనివాసన్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ లు డాక్టర్ హిమబిందు, డాక్టర్ కార్తీక్ శేషాద్రి, ఆచార్యులు డాక్టర్ పి.శంకర్, డాక్టర్ రాజేశ్వర రెడ్డి, డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ కూర్మయ్య, డాక్టర్ తపస్, డాక్టర్ సుదర్శన దీప, డాక్టర్ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిడివో కార్యాలయంలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు



**ఏలూరు జనవరి 26 పెఎ పవర్ :** ఉంగుటూరు నియోజకవర్గం భీమడ్?ోలు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి.హెచ్ .పద్మావతి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో సుబ్బారావు,సూపరింటెండెంట్ శర్మ,మండల స్దాయి అధికారులు,కార్యాలయం సిబ్బంది, విద్యార్దినీ విద్యార్దులు పాల్గోన్నారు.

## కాస్మోపాలిటన్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి 26,** స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్బులో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చొక్కాకుల వెంకటేశ్వరరావు, నిమ్మలపూడి రామకృష్ణ లఆధ్వర్యంలో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అధ్యక్షులు చొక్కాకుల వెంకటేశ్వరరావు మువ్వన్నెల జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, దేశాన్ని సుభిక్షంగా ఉండడం కొరకు భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించడానికి కృషిచేసిన నాయకులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రధాన కార్యదర్శి నిమ్మలపూడి రామకృష్ణ, ట్రెజరర్ బొల్లిన సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తలారి భగవాన్, కేలం శ్రీనివాస్, నున్న కృష్ణ, కోడూరి గౌతమ్, దూలిపల్లి శంకర్, తురాల శ్రీనివాస్ యాదవ్, నీరుకొండ సూర్యనారాయణ, మన్యం ప్రవీణ్, మన్యం సుబ్బారాయుడు, నీది శ్రీనివాస్ క్లబ్బు సిబ్బంది పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 26.** వెంకటరమన్నగూడెం లోని డా. వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీకి చెందిన కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) లో 76వ గణతంత్ర దినోత్సవం ను సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కేవీకే ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, భారత రాజ్యాంగం విలువలు, దేశ సార్వభౌమత్వం, సమానత్వం, ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను గుర్తు చేశారు. కార్యక్రమంలో డా. పి. విజయలక్ష్మి, సీనియర్ సైంటిస్ట్, హెడ్, మాట్లాడుతూ రైతుల అభివృద్ధిలో వ్యవసాయ శాస్త్ర విజ్ఞానం పాత్ర, గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు, దేశ నిర్మాణంలో రైతుల భాగస్వామ్యం, ఉద్యోగుల విధులు, వివరించారు.

కేవీకే ద్వారా అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక పరిజ్ఞానం రైతులకు చేరవేయడంలో గణతంత్ర రాజ్యాంగం ఇచ్చిన అవకాశాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దేశానికి సేవ చేయాలనే భావనను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇతర శాస్త్రవేత్తలతో పాటు కేవీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.

## శశి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 26.** శశి ఇంజినీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ శ్రీ మేకా నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎన్?సీసీ క్యాడెట్లు, ఎన్ ఎస్(ఎస్ వాలంటీర్లు నిర్వహించిన పరేడ్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. క్రమశిక్షణ, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన క్యాడెట్ల ప్రదర్శన వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్?సీసీ క్యాడెట్లకు ర్యాంకింగ్ సర్టిఫికెట్లు అందజేయగా, సేవా కార్యక్రమాల్లో విశేష సేవలందించిన ఎన్?ఎస్?ఎస్ వాలంటీర్లకు వైస్ చైర్మన్ చేతుల మీదుగా పురస్కారాలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు దేశాభివృద్ధికి తోడ్పడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో డీన్--స్టూడెంట్స్ అఫైర్స్ డా. సుబ్రహ్మణ్యం, కార్యక్రమ సమన్వయకర్తలు కుంకుటేశ్వరరావు, ఉదయ్ రాజు, శ్రీ సత్యనారాయణ, ఎన్?సీసీ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ఎన్?సీసీ ఆఫీసర్ సయ్యద్, ఎన్?ఎస్?ఎస్ ఆఫీసర్ సల్మాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ అకాడమీ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 26:**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూక్ షుబ్లి ఆదేశాల మేరకు రాజమండ్రి ఫ్యాకల్టీలు ఎస్ జె ఖదీర్ , నస్రీన్ ఫాతిమా 77 భారత గణతంత్ర కార్యక్రమ నిర్వాహించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ , రాయల్ మసీదు ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు ఎస్.ఎ. కరీం జాతియ జండా అగురవేసి, జండా వందనం చేసి గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమలో ముఖ్యఅతిథి గా పురావస్తు శాఖ సహాయ సంచాలకులు తిమ్మరాజు పాల్గొనగా దారులూమ్ అజ్మీయ రాజ్వియా మదర్సా ప్రిన్సిపాల్, రాయల్ మసీదు ఇమామ్ జనాబ్ అబ్దుల్ హఫీజ్ ఖాన్ రజ్వీ దేశం లో శాంతి మతసమరస్యం కోసం ప్రార్ధనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎండి.గాలిబ్ ఇమ్రాన్, ముస్తఫా, జహంగీర్,దేవిడ్ రాజు, సునీల్, బాబు ఫకృద్దీన్ , తదితరులు పాల్గోని జాతీయగీతం అలపించారు

## జగన్నాధపురం సచివాలయంలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు



**ఏలూరు జనవరి 26 పెన్‌పవర్ :** దెందులూరు నియోజక వర్గం పెదవేగి మండల జగన్నాధపురం సచివాలయంలో కార్యదర్శి పవన్ సాయి 77వ రిపబ్లిక్ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు చిలకల రమేష్,టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలకల సురేష్ సచివాలయం సిబ్బంది విద్యార్ధినీ విద్యార్ధులు పాల్గోన్నారు

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం**



**కూనవరం,పెన్ పవర్,జనవరి 26.**77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయం,ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయం,ప్రభుత్వ పాఠశాలలు,ప్రైవేట్ కళాశాలలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మూడు రంగుల జెండా రెపరెపలాడింది.తాసిల్దార్ కార్యాలయం నందు త్రివర్ణ పతాకాన్ని తాసిల్దార్ ధర్మేంద్ర ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు స్వేచ్ఛను పంచారని అన్నారు.రాజ్యాంగం మనకు ఒకరు ఎక్కువ,ఒకరు తక్కువ కాకుండా సమానత్వాన్ని పంచిందని, రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు.పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాలను అర్పించడం మూలంగా మన దేశానికి స్వతంత్రం వచ్చిందని వారి త్యాగ ఫలితమే ఈనాడు మనం స్వేచ్ఛగా ఉన్నామని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ,జడ్పిటిసి గుజ్జ విజయ,వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, స్థానిక సర్పంచ్ హేమంత్ గాంధీ, టిడిపి మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు,జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర,సిపిఎం నాయకులు తలగాని నాగరాజు, చెలికాని ఉమా,గడ్డిపాటి ప్రసాద్, బద్రి,తాలూరు శ్రీను స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 26;** ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగం అని స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అనే విలువలపై దేశం ముందుకు సాగుతుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా బర్రింకలపాడు గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల, కళాశాలలో పాల్గొని జెండాను ఎగరవేశారు. సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయులను త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించు కోవాలని అన్నారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ పుట్టినరోజు సందర్భంగా కొవ్వూరు లోని ఆయన నివాసానికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ,బిజెపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గుడ్ల రాంబాబు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ధారా మనోజ్, నాయకులు గూడా పాటి అరుణ్, గుడెల్లి లక్ష్మీనారాయణ, బండారు అనిల్ ,శేఖర్, నరేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

## డైమండ్స్ లయన్స్ క్లబ్ 77వ గణతంత్ర దినోత్సవవేడుకలు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 26.**స్థానిక కడకట్ల గొల్లగూడెం విశ్రాంత బి ఎస్ ఎఫ్ అధికారి లయన్ ఆకుల సతీష్ ఆధ్వర్యంలో 77 వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ముఖ్య అతిధి గా పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు విచ్చేసి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు పశ్చిమ గోదావరి పారా మిలట్రీ వెల్ ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ మనం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న. ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి 'గణతంత్ర రాజ్యంగా' అవతరించింది. అందుకే ప్రతి ఏటా ఈ రోజును మనం ఎంతో గర్వంగాజరుపుకుంటాం అని రాజ్యాంగ గొప్పతనం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం ఇది కేవలం ఒక పుస్తకం కాదు కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం మన రాజ్యాంగం.అని భారత రాజ్యాంగం ని అందరూ గౌరవించాలని గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు. బాధ్యతలు కూడా! దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి. నేటి యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణిస్తూ, అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలి. దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులకు, దేశానికి వెన్నెముకైన రైతులకు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న శాస్త్రవేత్తలకు ఈ సందర్భంగా మనం సెల్యూట్ చేద్దాం అని అందరికి ఘనతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. డైమండ్స్ లయన్స్ ఉపాధ్యక్షులు లయన్ కాళ్ళ గోపి కృష్ణ లయన్ చెన్నా రెడ్డి సతీష్ మాట్లాడుతూ దేశ సేవలో నే కాక సామజిక సేవలో కూడా ముందుందే లయన్ ఆకుల సతీష్ జాతీయతా భావం పెంపొందే విధంగా ఇలాశీ టి కార్యక్రమం జరపడం స్ఫూర్తి దాయకం అన్నారు. క్లబ్ జాయింట్ సెక్రెటరీ లయన్ సత్తిబాబు తమ్ముబత్తుల సత్యనారాయణ యర్రా ఆంజనేయ స్వామి పారా మిలంట్రీ విశ్రాంత సభ్యులు దుర్గారావు, రామారావు, బంగారురాజు, జనసేన నాయకులు వార్డు పెద్దలు పాల్గొన్నారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు'
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# సర్వసత్తాక దేశం మన భారత్





**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ధర్మరాజు**

**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 26:**ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థలో ప్రత్యేక గుర్తింపు ఉందని ఎమ్మెల్యే ధర్మరాజు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉంగుటూరు మండలంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.
స్థానిక ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు సింధు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి పాల్గొన్నారు.
అలాగే నారాయణపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దిడ్ల అలకనంద, చేబ్రోలులో సర్పంచ్ లక్ష్మీ సునీత, అలాగే కైకరం, బాదంపూడి, గోపి నాగపట్నం, నాచుగుంట తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.
నారాయణపురం ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాళ్లు వసుధ మరియు డాక్టర్ బెజగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## 8వసారి 'ఉత్తమ ఎంపీడీవో'గా ఉంగుటూరు ఎంపీడీవో జి.ఆర్. మనోజ్



**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 26:**పలు ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఉంగుటూరు మండలం ఎంపీడీవో జి.ఆర్. మనోజ్కు ఉత్తమ ఎంపీడీవోగా ఎనిమిదవసారి అవార్డు దక్కింది.
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఏలూరులో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.
ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, పలువురు అధికారులు ఎంపీడీవో జి.ఆర్. మనోజ్?ను ఘనంగా అభినందించారు. ఆయనకు లభించిన ఈ అవార్డు ఉంగుటూరు మండలానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## గూడెం మున్సిపల్ అధికారులకు ప్రశంసా పత్రాలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 26.**గణతంత్ర దినోత్సవ సందర్భంగా తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. యేసుబాబు గారికి పి జి ఆర్ ఎస్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు భీమవరం జరిగిన గణతంత్ర దినోత్సవన పశ్చిమ గోదావరి జిల్లా గౌరవ కలెక్టర్ ఢ మెజిస్ట్రేట్ వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వారితోపాటు పురపాలక శాఖలోని మున్సిపల్ ఇంజనీర్ అయిన శ్రీ వెంకటరమణ కి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీ జి. సీతారాం కి, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ వెంకటేశ్వరరావు కి, వెల్ఫేర్ సెక్రటరీ శ్రీమతి శ్రావణి కి, సానిటేషన్ సెక్రటరీ శ్రీమతి రజిని పశ్చిమ గోదావరి జిల్లా గౌరవ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన వడ్డి రఘురామ్ నాయుడు**

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 26 :**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీజీ, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ గొప్ప రోజు అని అన్నారు. నేడు భారతదేశంలో పరిపాలన సవ్యంగా సాగుతున్నదంటే దానికి కారణం మన గొప్ప భారత రాజ్యాంగమేనని కొనియాడారు. రాజ్యాంగ రూపకల్పన కోసం డా.బి.ఆర్ అంబేద్కర్ సుమారు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు ఎంతో కృషి చేసి, విస్తృత పరిశోధనతో లిఖితపూర్వకంగా రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు.
దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పిస్తూ సమానత్వాన్ని చాటే గొప్ప గ్రంథం భారత రాజ్యాంగమని పేర్కొన్నారు. అటువంటి అమూల్యమైన రాజ్యాంగాన్ని అందించిన డా.బి.ఆర్ అంబేద్కర్ కు దేశ ప్రజలంతా రుణపడి ఉండాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, మాకరాజు సతీష్, కాకర్ల శ్రీనివాస్, కలిశెట్టి తాతారావు, పట్నాల గణపతి, గంగాధర్, తానేటి అజయ్, విద్యార్థులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గురురత్న పురస్కారం అందుకున్న నారాయణపురం ప్రిన్సిపాల్



**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 26:**ఆంధ్ర--తెలంగాణ రాష్ట్రాల స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన 2026 గురురత్న అవార్డుకు ఉంగుటూరు మండలం నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బెజగం శ్రీనివాసు ఎంపికయ్యారు.
విద్యారంగంలో, ముఖ్యంగా ఇంటర్మీడియట్ వ్యవస్థలో గత 37 సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న డాక్టర్ శ్రీనివాసు విద్యా సేవలను గుర్తించి చెన్నైలోని డాక్టర్ జే. రామచంద్రన్ మారిటైమ్ ఫౌండేషన్ యూనివర్సిటీ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈనెల 25వ తేదీన చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు గురురత్న అవార్డు, మెమెంటో మరియు నగదు బహుమతి అందజేశారు.
ఈ సందర్భంగా నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు డాక్టర్ బెజగం శ్రీనివాసును ఘనంగా అభినందించారు. ఆయనకు ఈ పురస్కారం లభించడం కళాశాలకే గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## ప్రజల యొక్క స్వేచ్ఛ స్వాతంత్ర్యమే గణతంత్ర దినోత్సవం



**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 26:**భారతదేశం సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా ఏర్పడిన రోజే గణతంత్ర దినోత్సవం అని మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ వి.వి.అనీష్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో కరస్పాండెంట్ అనీష్ జెండా ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు ప్రత్యేక కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అనీష్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని, దాని ద్వారా దేశంలో ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కలిగి ఉండాలనే భావంతో రాజ్యాంగాన్ని రూపొందించి, అమలుపరచిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పిల్లలు చేపట్టిన దేశ నాయకుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి పాటలకు విద్యార్థినీ విద్యార్థులు నృత్యం చేశారు. అనేకమంది విద్యార్థులు గణతంత్ర దినోత్సవం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు



ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ గౌరవ వందనం స్వీకరణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 26:**స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రిపబ్లిక్ డే పరేడ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తొలుత సభా వేదికకు చేరుకున్న ఇన్ ఛార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ముఖ్య అతిథిగా హాజరై పోలీసు దళాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణానికి చేరుకున్న జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్ కి పోలీసు బృందం గౌరవ వందనం సమర్పించారు. ఇన్ ఛార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పరేడ్ కమాండర్ జిల్లా ఆర్మ్డ రిజర్వ్ రిజర్వ్ ఇన్?స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరేడ ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ జిల్లా ప్రగతి పై సందేశం ఇచ్చారు.పరేడ్ కమాండం గా పి. సంజీవ్ కుమార్, రిజర్వ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ) వ్యవహరించగా, అసిస్టెంట్ పరేడ్ కమాండర్ గా సీహెచ్. కోటేశ్వర కుమార్, రిజర్వ్ ఇన్?స్పెక్టర్, తూర్పు గోదావరి జిల్లా బాధ్యతలు నిర్వహించారు. 1వ కంటింజెంట్ కమాండర్ గా జిల్లా ఆర్మ్డ రిజర్వ్ కు చెందిన కె. ప్రతాప్, ఆర్ ఐ., 2వ కంటింజెంట్ కమాండర్ గా జిల్లా ఆర్మ్డ రిజర్వ్ విమెన్ ఆర్ ఐ. ఆర్?.ఐ. బ్యాలా హేమంత్, 3వ కంటింజెంట్ కమాండర్ గా సివిల్ పోలీస్--జిల్లా ఆర్మ్డ రిజర్వ్ కు చెందిన కె. సురేష్, 4వ కంటింజెంట్ కమాండర్ గా ట్రాఫిక్ పోలీస్--జిల్లా ఆర్మ్డ రిజర్వ్ కు చెందిన పి. శ్రీనివాసరావు, ఎస్ ఐ, 5వ కంటింజెంట్ కమాండర్ గా ఉమెన్ పోలీస్--జిల్లా ఆర్మ్డ రిజర్వ్ కు చెందిన కె. నీలిమా యాదవ్, 6వ కంటింజెంట్ కమాండర్ గా హోంగార్డ్స్--హెచ్ జీ యూనిట్?కు చెందిన కె. శివ రామ కృష్ణ, హోంగార్డ్ , 7వ కంటింజెంట్ కమాండర్?గా ఎన్సీసీకి చెందిన వై. భవనీ ప్రసాద్ (హెచ్ జీ), 8వ కంటింజెంట్ కమాండర్ గా రెడ్ క్రాస్ కు చెందిన జె. తేజస్వి, 9వ కంటింజెంట్ సహాయక కమాండర్?గా ఎన్సీసీ గర్ల్స్?కు చెందిన సీహెచ్. సూర్య వీర దేవి, 10వ కంటింజెంట్ కమాండర్ గా ఎన్సీసీ బాయ్స్ కు చెందిన ఎం. ప్రవీణ్ కుమార్ దోరా, సీనియర్ అండర్ ఆఫీసర్ వ్యవహరించగా, బ్యాండ్ మాస్టర్?గా బ్యాండ్ విభాగానికి చెందిన కె. చిట్టి బాబు, తనిఖీ డ్రైవర్?గా పి.ఎస్. శేఖర్, పీసీ విధులు నిర్వహించారు.పరేడ్ నిర్వహణ బాధ్యతలు నేపథ్యంలో పరేడ్ నిర్వహణకు మొత్తం ఇన్ చార్జిగా ఎల్. చెంచి రెడ్డి, వ్యవహరించగా,

పరేడ్ ఇన్ ఛార్జిగా టి.వి.ఆర్.కె. కుమార్, డిఎస్పీ, తూర్పు గోదావరి జిల్లా, బాధ్యతలు నిర్వర్తించారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసు, హోమ్ గార్డ్స్, ఎన సీసీ, ఎన్ ఎస్ ఎస్, రెడ్ క్రాస్ బృందాల క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి స్పష్టంగా ప్రతిబింబించిందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రుడా చైర్ పర్సన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్ ఎమ్ సి ఎస్డిసి కే సతీష్, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి కె భాస్కర్ రెడ్డి, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ కె రామచంద్ర, న్యాయ మూర్తులు, పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారులకు గణతంత్ర దినోత్సవ ప్రశంసలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 26:**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది ఉత్తమ సేవలకుగాను ప్రశంసించి ధ్రువ పత్రాలు అందచేశారు.

ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీ నారాయణ, డివిజనల్ పౌర సంబంధాల అధికారి ఎం. లక్ష్మణా చార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఎం. కృష్ణ వేణి, డ్రైవర్ బి. వెంకట రమణలు జిల్లా కలెక్టర్ మేఘా స్వరూప్ ఉత్తమ అధికారి, ఉద్యోగి ప్రశంస పత్రాలను స్వీకరించారు. ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని సమర్ధవంతంగా ప్రజలకు చేరవేయడంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తున్నదని జిల్లా కలెక్టర్, ఎస్పీ లు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

## ఘనంగా కాట్రేనిపాడు మాదిగ కొండ ఉత్సవాలు



**ఏలూరు, పెన్ పవర్ జనవరి 26:**ఏలూరు జిల్లా కాట్రేనిపాడు గ్రామంలో నిర్వహించిన మాదిగ కొండ ఉత్సవ్ -- 2026 సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సామాజిక చైతన్యం, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటగని పేతురు హాజరై ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. అదే విధంగా సేవాభావంతో కూడిన ప్రముఖ వైద్యుడు తెన్నేటి జయరాజు పాల్గొని ప్రజల అభినందనలు అందుకున్నారు.

ఈ సందర్భంగా గుంటగని పేతురు మాట్లాడుతూ ముందుగా అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాదిగ కొండ పండగకు తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన కార్యక్రమ నిర్వాహకుడు చిట్టిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించాలని, మాదిగ జాతి సమైక్యంగా ఉంటూ సమాజంలో ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చిట్టిబాబు, గ్రామ సర్పంచ్?కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖ వైద్యుడు తెన్నేటి జయరాజు తన సేవా ప్రస్థానంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పేద, బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా అనేక సంవత్సరాలుగా వైద్య వృత్తిలో అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాల ద్వారా అనేక మంది రోగులకు జీవనాధారంగా నిలిచారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఆరోగ్య సమస్యలపై చైతన్యం తీసుకురావడంలో ఆయన పాత్ర ప్రజల మధ్య విస్తృత ప్రశంసలు పొందుతోంది. ఆరోగ్యమే నిజమైన సంపద అనే భావనతో సమాజాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు.

అనంతరం రిటైర్డ్ ఎస్పీ కె. రాజ శిఖామణి చేతుల మీదుగా గుంటగని పేతురును శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మురహరి శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లూరి బాబు రావు, కొండేపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతగుంట్ల సాల్మన్, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ, సైబర్ ప్రివిలేజ్ ఎండి జి. విమల్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కృపారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవద్దు..

★ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని హోటల్ నిర్వాహకులకు పిలుపు.

★ ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రత్నం కీలక సూచనలు




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 26.**తాడేపల్లిగూడెం హోటల్స్, ఫుడ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పైబోయిన రఘు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రత్నం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ హోటళ్లలో పాటించాల్సిన ఆహార భద్రతా నిబంధనలపై విస్తృతంగా వివరించారు. హోటళ్లలో జరిగే అశుభ్రత, కిచెన్ రూమ్స్ లో పరిశుభ్ర వాతావరణం లేకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించారు. ముఖ్యంగా ఆహారంలో వాడే టెస్టింగ్ సాల్ట్, కృత్రిమ రంగులు శరీరానికి హానికరమని కేన్సర్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ కవర్లలో వేడి పదార్థాలను వాడటం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఫుడ్?లో అనవసర కెమికల్స్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు.

కొత్త ఫుడ్ సేఫ్టీ చట్టాలపై హోటల్ యజమానులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తప్పవని వెంకట రత్నం స్పష్టం చేశారు.ఈ అవగాహన సదస్సు ద్వారా హోటల్ నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించి, ప్రజలకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహారం అందించాలని కోరారు. అలాగే ఫుడ్ లైసెన్స్ లేని వారికి 20వేలు జరిమానా విధిస్తాము అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు, పట్టణ అధ్యక్షులు పవన్ మెస్ శ్రీను కార్యదర్శి అసోసియేషన్ సభ్యులు, పట్టణ హోటల్స్, బేకరీ, స్వీట్స్ షాప్స్, పాల్గొన్నారు

## రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి-ప్రత్తిపాటి నాగరాజు



**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 26:**చిడిపి దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరావు సహకారంతో రెండు బ్లడ్ పేకెట్స్ వైద్యం నిమిత్తం పోలవరం మండలం పట్టిసీమ గ్రామానికి చెందిన దివ్యాంగుడైన బుల్లిరాజుకు అందజేయడమైనదని ట్రస్ట్ ప్రతినిధి ప్రత్తిపాటి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రాజమండ్రి పట్టణంలోని జక్కంపూడి రామ్మోహన్ రావు బ్లడ్ బ్యాంక్ నుండి బ్లడ్ తెచ్చి, తాళ్ళపూడి మండలంలోని మంగన్న సర్జికల్ అండ్ వెటర్నిటీ హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటున్న బుల్లిరాజుకి అందించడం జరిగిందని తెలిపారు.

బ్లడ్ అవసరమైనటువంటి వారు 9391089381 నంబర్ ను సంప్రదించినట్లయితే వారికి బ్లడ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు.

## ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలు కాపాడాలి..



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 26:**ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడాలని మండల తహసిల్దార్ అంకం శీను వాస్ అన్నారు. మండలంలోని పోలీస్ స్టేషన్. గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించు

కొని మండల వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆయా పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రధానంగా మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవము ఘనంగా నిర్వహించా

రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత ఎన్నో ప్రయోజనాలు కలగాయని చెప్పారు. ఎస్సై డి. రామ్ కూమార్ మాట్లాడుతూ దేశస్వాతంత్రం కోసం పూజ్య మహాత్మ గాంధీ నేతఅత్వంలో అహింసా మార్గంలో పయనించి ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొని రావడం జరిగిందని కొనియాడారు. ఈ స్వాతంత్రం ఉద్యమంలో మహనీయులతోపాటు అనేక లక్షల మంది ప్రజల త్యాగం ఉన్నదన్నారు. ఈ సందర్భంగా వారంతా జ్ఞాన నిధి విజ్ఞానికేతన్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ వద్ద, పోలిష్ సిబ్బంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, తాసిల్దార్ కార్యాలయం వద్ద

డిటి సునీత, ఆర్ ఐ. నవీన్, వీఆర్వోలు నందీశ్వరరావు, గంగరాజు, అఖిల్, భూలక్ష్మి వి ఎల్ ఓ, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





జెండా ఆవిష్కరణ చేసిన జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ జనవరి 26:**దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛ లభించిందని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు.

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రంపచోడవరం జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ మార్చ్?పాస్ట్?ను స్వీకరించి, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం లభించగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించడమే కాకుండా బడుగు, బలహీన వర్గాలు, గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

పోలవరం జిల్లాలో గిరిజన రైతులకు విత్తనాల పంపిణీ, ఉద్యానవన పంటల అభివృద్ధి, వ్యవసాయ యాంత్రికరణ, పశు సంవర్ధక, వైద్య, విద్య, త్రాగునీరు, గృహనిర్మాణం, విద్యుత్, ఉపాధి హామీ, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సాధికారత వంటి పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు.

వేడుకల్లో వివిధ శాఖల సకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, స్వాతంత్ర్య సమరయోధుల వారసులను సన్మానించారు. అలాగే ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, పోలీస్ శాఖ సిబ్బందికి మెడల్స్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, ఏఎస్పీ పంకాజ్ కుమార్ మీనా, డీఎఫ్ఓ శివకుమార్ గంగల్, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ ,మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నంబాబూ రమేష్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఈనెల 28న రామకృష్ణ మఠం సర్వాధ్యక్షులు గౌతమానందజీ రాక

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 26:**శ్రీ రామకృష్ణ మఠం – రామకృష్ణ మిషన్ సర్వాధ్యక్షులు పరమ పూజ్య శ్రీమత్ స్వామి గౌతమానందజీ మహారాజ్ ఈ నెల 28 న రాజమహేంద్రవరం విచ్చేస్తున్నారు. నాలుగు దశాబ్దాల తర్వాత రామకృష్ణ మఠం సర్వాధ్యక్షులు గోదావరి జిల్లాలకు విచ్చేస్తున్న సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. రాజమండ్రి శ్రీ రామకృష్ణ మఠం అధ్యక్షుడు, మిషన్ కార్యదర్శి శ్రీ స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ ఆధ్వర్యాన స్వాగత సన్నాహాలు జరుగుతున్నాయి. గౌతమానందజీ మహారాజ్ 28 వ తేదీ మధ్యాహ్నం పన్నెండు గంటలకు విశాఖపట్నం నుంచి రాజమండ్రి చేరుకుంటారు. 29 తేదీ ఉదయం పది గంటలకు వేట్లపాలెంలో శ్రీ రామకృష్ణ ధ్యాన మందిరం రజతోత్సవాలను ప్రారంభిస్తారు. రాజమండ్రి రామకృష్ణ మఠంలో ఈ నెల 30వ తేది ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం వరకు భక్తులకు మంత్ర దీక్ష అనుగ్రహిస్తారు. అదే రోజు సాయంత్రం అనుగ్రహ భాషణం ఉంటుంది. రాజమండ్రిలో బస చేసే మూడు రోజులు ప్రతి సాయంత్రం పరమ పూజ్య స్వామీజీ దర్శనాలు భక్తులకు లభిస్తాయి.



## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరచిన మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 26:**గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ని కూటమి ప్రభుత్వం విస్మరించిందని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. క్వారీ సెంటర్ వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం , పార్లమెంట్ నమూనా ను జగనన్న ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించామన్నారు . ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో కనీసం శుభ్రపరచకుండా ఆ మహనీయుని అవమాన పరుస్తోందన్నారు.

తూర్పు గోదావరి జిల్లా అధికార యంత్రాంగం అంతా రాజమండ్రి లో నివాసం ఉంటారని , 6 గురు ప్రజాప్రతినిధులు కూటమి ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు .కనీసం ఏ ఒక్కరికి బాధ్యత లేకుండా ముఖ్య కట్టడాన్ని కనీస సౌకర్యాలు కూడా లేకుండా ఎండకు వానకి వదిలేశారని మట్టి కొట్టుకుని శు భ్రంలేకుండా దయనీయ పరిస్తితిలో వదిలేశారని విమర్శించారు అధికార యంత్రాంగానికి ఎంత నిర్లక్ష్యమో అర్థం అవుతుందన్నారు. గణతంత్ర దినోత్సవం నాడు వైసీపీ శ్రేణులు భరత్ నేతృత్వంలో నీటి ట్యాంకర్ తీసుకుని వచ్చి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పార్లమెంట్ నమూనా కట్టడాన్ని శుభ్రం చేసి రాజ్యాంగం పట్ల గౌరవాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో సిటీ పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత్ దే. పీటర్



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 26.** ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన దేశం భారతేనని గోపాలపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ గోవాడ జాన్ పీటర్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక కళాశాల ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మద్దిపాటి రమేష్, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పిటిసి కే లలిత, ఈలి శరత్ బాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జాంపేట విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత దేశ నాయకుల చరిత్రను తెలుసుకొని వారిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. తాడేపల్లిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు తిరుపతయ్య మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్రం వచ్చినప్పటికీ బ్రిటిష్ వారి చట్టాలుఅమలు జరుగుతూ ఉండేవన్నారు. మన దేశానికి రాజ్యాంగం కావాలని భావించిన ప్రముఖులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రచన కమిటీ ఏర్పాటు చేశారన్నారు. వారు సుదీర్ఘంగా రాజ్యాంగాన్ని రచించగా 1950 జనవరి 26వ తేదీన అది అమల లోనికి వచ్చిందన్నారు. అప్పటినుండి భారతదేశంలో రాజ్యాంగపరంగా పాలన జరగడం ప్రారంభమైందన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల యొక్క సంక్షేమను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని తయారు చేయగా అందుకు అందుకు అనుగుణంగానే పాలన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను జాన్ పీటర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కప్పల వరలక్ష్మి, కుందుల నారాయణరావు, దుగ్గిరాల సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కార్యకర్త కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 26**
తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తన కార్యకర్తలకు అండగా నిలుస్తుందని, కష్టకాలంలో సహకారం అందిస్తుందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసినవారికి, మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు సహాయం అందిస్తుందని తెలిపారు.స్థానిక 9వ డివిజన్ బర్మా కాలనీ 3వ వీధికి చెందిన టీడీపీ కార్యకర్త బత్తిన సంతోష్ ప్రమాదవశాత్తూ ఇటీవల మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, సంతోష్ పార్టీ సభ్యత్వ వివరాలతో కేంద్ర కార్యాలయానికి సమాచారం అందించి ప్రమాద బీమా మంజూరు చేయించారు. ఈ రోజు హౌసింగ్ బోర్డులో సంతోష్ తల్లి వద్ద ఉన్న సతీమణి భవ్య భారతికి రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. సిటీ నియోజకవర్గంలో గతంలో ప్రమాదాల్లో మరో నలుగురు కార్యకర్తలకు కూడా రూ. 5 లక్షల చొప్పున బీమా చెక్కులు అందజేసినట్లు గుర్తు చేశారు. నగర మహిళా కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా లవకుమార్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 26:** జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వర్తిస్తున్న జి.లవకుమార్ సోమవారం కాకినాడలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.చలమయ్య చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ లవకుమార్ ను రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎన్.పూజ, డాక్టర్ ఎం.మురళి, సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్**

**గంగవరం, పెన్ పవర్, జనవరి 26:** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం గంగవరం యూనియన్ కార్యాలయంలో పోలవరం జిల్లా అధ్యక్షురాలు పి. సత్యవతి, ఉపాధ్యక్షులు బి. దుర్గారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.ఏ. రత్న రాజు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పదోన్నతులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళా వైద్య ఉద్యోగులపై ఉన్న అధిక పని భారాన్ని తగ్గించాలని కోరారు. యూనియన్ పోరాటాల ఫలితంగా గత 14 నెలలుగా పనిచేస్తున్న సీతపల్లి ఆసుపత్రి స్టాఫ్ నర్స్?కు జీతాల బిల్లులు, ప్రొసీడింగ్ ఆర్డర్స్ సాధించగలిగినట్టు ఆయన తెలిపారు. అదే విధంగా ఎన్?హెచ్?ఎం లో పనిచేస్తున్న ఉద్యోగులకు 14 నెలలుగా పెండింగ్?లో ఉన్న జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా అధ్యక్షురాలు పి. సత్యవతి మాట్లాడుతూ, ఎస్టీ బ్యాక్లాగ్ ప్రమోషన్లను తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉపాధ్యక్షులు బి. దుర్గారావు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి ఎఫ్?టిఏ, డీఏ, యూనిఫామ్ అలవెన్స్?లకు సంబంధించి గతంలో డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేశామని, దీనిపై వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి బి. యోహాన్, పోలవరం జిల్లా నాయకులు కె. రాఘవ్, సంఘ సభ్యులు సరోజిని, సూర్యప్రభ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**గంగవరం, పెన్ పవర్, జనవరి 26:** మండల కేంద్రమైన గంగవరంలోని మండల ప్రజా పరిషత్, తాసిల్దార్ కార్యాలయాల్లో పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి.టి.ఎస్ విశ్వనాథ్ ఆవిష్కరించారు. అలాగే తహసిల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ1956 జనవరి 26న మనం రచించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చి పూర్తి స్వాతంత్ర్యంతో స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్నామన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల అడుగుజాడల్లో, వారి స్ఫూర్తితో స్వేచ్ఛగా, బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో దేశ ప్రజలంతా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా మండలం లో ఉత్తమ సేవ లు అందించిన మండల విద్యాశాఖ అధికారి (2)టి. మల్లేశ్వర రావు, ఐసిడిఎస్ సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి. కె. విశ్వనాథ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రకాష్, డిప్యూటీ ఎంపీడీవో ,కె గోపి, మరియు వివిధ స్థాయిల అధికారులకు మెమెంటో లతో సన్మానించి అభినందనలు తెలిపారు, ఈ కార్య క్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు, మండల పరిషత్ అధ్యక్షుడు పల్లాల కృష్ణా రెడ్డి, జడ్పీటీసీ రత్నం, వైస్ ఎంపీపీ గంగా దేవి, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, కలుముల అక్కమ్మ, మొల్లేరు పిఎసిఎస్ చైర్ పర్సన్ పాము అర్జున, కూటమి నాయకులు, తహసిల్దార్, మండల పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## హితకారిణి సమాజం ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్,జనవరి 26:** హితకారిణి సమాజం ఆధ్వర్యంలో ఉమెన్స్ హాస్టల్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హితకారిణి సమాజం చైర్మన్ డాక్టర్ యాళ్ళ ప్రదీప్ సుకుమార్ హజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ యాళ్ళ ప్రదీప్ సుకుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ విలువలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని, విద్యతో పాటు నైతిక విలువలను అలవరచుకోవాలని సూచించారు. హితకారిణి సమాజం అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వా హణాధికారి జె. వినోద్ కుమార్ మాట్లాడుతూ సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం బానిస మనస్తత్వం నుంచి ప్రజలను బయటకు తీసుకురావడం కోసం సంస్కరణ కార్యక్రమాలు చేపట్టారన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన ఎంబీఏ విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హితకారిణి సమాజం ట్రస్టీలు ఆదిరెడ్డి సత్యనారాయణ, గున్నం శ్యామ్ సుందర్, బందారు శ్రీనివాసరావు, చెరుకుమిల్లి అనంత సత్య నాగవల్లి, తణుకు శేష రత్న కుమారి, ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ ఎమ్. విశాలాక్షి, ఎస్.కె.ఆర్ ఎంబీఏ మహిళా కలశాల సిబ్బంది విద్యార్థినులు, హాస్టల్ సిబ్బంది పాల్గొనారు .

## మహనీయుల త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యం. సర్పంచ్ నాగరాజు.




**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, జనవరి 26.** భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం భారత్ అని నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం తెలికిచర్ల గ్రామ సర్పంచ్ బండి నాగరాజు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా పాలన జనవరి 26 నుండి వచ్చిందన్నారు. సొంత రాజ్యాంగం కలిగి చట్టాలను రూపుదిద్దుకోవడంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు. రాజ్యాంగ రచన సంఘం సభ్యులు పలు దేశాల్లో పర్యటించి అక్కడ రాజ్యాంగాలను పరిశీలించి అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించారని కొనియాడారు. అయితే బ్రిటిష్ వారి నుండి మనకు స్వాతంత్రం రావడానికి ఎంతో మంది దేశభక్తులు తమ ధన, ప్రాణాలను పణంగా పెట్టారని గుర్తు చేశారు. అటువంటివారిని ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మంజూరైన ఉచిత గ్యాస్ సిలిండర్లను 13 మంది లబ్ధిదారులకు అందజేశారు. తమ గ్రామస్తులకు ఈ ఉచిత గ్యాస్ పొయ్యిలు అందించడానికి కృషి చేసిన రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి, స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కళాకారులు బాసం శెట్టి రాంబాబు, సత్యనారాయణ లను కూటమి ఖాళీ నాయకులు ఘనంగా సన్మానించారు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు శంకర రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు రుద్ర శ్రీనివాస్, బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షులు బాసంశెట్టి కృష్ణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ వీరమల్ల అనిల్ కుమార్ ఏఎంసీ డైరెక్టర్ ఆకుల శ్యామ్ కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగాగణతంత్ర దినోత్సవ వేడుకలు రెపరెపలాడిన మూడు రంగుల జెండా...





**అడ్డతీగల,పెన్ పవర్, జనవరి 26:** స్థానిక మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పతాకావిష్కరణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి. పి.శ్రీనివాసరావు పాల్గొని గణతంత్ర దినోత్సవం గొప్పతనం దీనిని సాధించుటకు ఎంతోమంది అమరవీరులు ప్రాణాలను, ఆస్తులను త్యాగం చేశారని వారి ద్వారా మనకు ఈ స్వేచ్ఛ లభించిందని అన్నారు. ప్రతి ఒక్కరు దేశం పట్ల గౌరవం, వృత్తి పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, విద్యార్థులు చిన్నప్పుడు నుంచి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, దేశభక్తి కలిగి ఉండాలని తెలియజేశారు. గణతంత్ర దినోత్సవం ద్వారా ఐక్యత, సమానత్వం, న్యాయము,పరిపాలన, సార్వభౌమాధికారం మొదలైన అంశాలు దేశ పౌరులు అందరికీ లభించాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ టి. ఇంద్రాదేవి మాజీ చైర్మన్ చోడిశెట్టి.సుబ్బారావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డతీగల నందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజు మరియు కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు.
మరియుకే.చిన్నారావు, గంగాభవాని , సన్నారత్నం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి. 26**
ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో నేడు 77వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా కళాశాల చైర్మన్ డాపరుచూరి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులచే "వందేమాతరం" గీతాలాపనతో ఈ కార్యక్రమం ప్రారంభమయింది.
తదుపరి జరిగిన కార్యక్రమంలో ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి. మరియు ఎన్.ఎస్.ఎస్. విభాగాల వారు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణ డా జె.డి. నాయుడు మరియు శ్రీ కె. వి. గణేష్ల ఆధ్వర్యంలో శీ.
ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాపరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేస్తూ, గణతంత్ర దినోత్సవం యొక్క అర్థాన్ని విద్యార్థులకు వివరిస్తూ, గణతంత్ర దినోత్సవం ద్వారా మనకు లభించిన హక్కులు, బాధ్యతలకు గుర్తెరిగి యువత మన రాజ్యాంగాన్ని అనుసరించాలని తెలిపారు. భారతదేశం భిన్నత్వంతో కూడి ఏకత్వం కలిగిన దేశమని, మన దేశ సమగ్రతకు అందరూ ఐక్యతతో వ్యవహరించాలని సూచించారు.
కళాశాల తరుపున ఢిల్లీ ఎర్రకోటలో కవాతు కు ఎన్నికైన కుమారి పి. నాగశ్రీ, 3 వ సంవత్సరం డేటా సైన్స్, శ్రీ వి.వి.ఎన్.కె. ఎస్. ఆర్. సంజీవ్, 4 వ సంవత్సరం ఇ.ఇ.ఇ. మరియు అమరవతి లో జరుగుతున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సి. హెచ్. సాయిరమ్య 2 వ సంవత్సరం డేటా సైన్స్ విధ్యార్థులను ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం కళాశాల అకడమిక్స్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు.
ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ శ్రీ ఎం.వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎమ్. సతీష్, డైరక్టర్–అకడమిక్స్ డా॥ఎ కె. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి.నరేష్, డీన్–కెరీర్ డెవలప్మెంట్ సెల్ డా ఎం.రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా వై. జయబాబు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గజ్జరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 26:**గజ్జరం శ్రీ కాకర్ల చిన వెంకట సుబ్బారావు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఘనతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామ సర్పంచ్ డా.గండి రాంబాబుతో పాటుగా పలువురు నాయకులు జాతీయ నాయకుల చిత్ర పటాలను పూల మాలలతో అలంకరించారు. అనంతరం సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశానికి అవసరమైన విశిష్టమైన భారత రాజ్యాంగం రచించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. అనంతరం పలువురు నాయకులు ఆమహనీయులను స్మరించుకొంటూ వారి త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వతంత్రం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి రాంబాబు, తహసీల్దార్ లక్ష్మి లావణ్య, ఎంపీడీఓ వేణు గోపాల్ రెడ్డి, ఎస్ఐ టీ.రామకృష్ణ, శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్స్ డాక్టర్ కర్రి మౌనిక, ఎంపీటీసీ గుంటు చిన్నబ్బాయి, ఉప సర్పంచ్ శేషు, రత్నాజీరావు, ఎల్ఐసి రవి పలువురు చేతుల మీదుగా గత సంవత్సరం 10వ తరగతిలో 500 మార్కులు పైబడి మార్కులు సాధించిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కందెల్లి విజయలక్ష్మి 548, వేమూలూరి తేజస్విని 542, బందెల పల్లవి 523, గంగుల నాగదేవి 513, కందెల్లి వల్లీశ్రీ 508 మార్కులు సాధించిన విద్యార్థినులకు షీల్డ్స్, మేడల్స్, బుక్స్ తో పాటుగా వారి వారి తల్లి దండ్రులను కూడా శాలువాలతో సత్కరించారు. అనంతరం పాఠశాల స్థల దాత కీర్తి శేషులు కాకర్ల చిన వెంకట సుబ్బారావు కుమారుడు కాకర్ల రవిచంద్రని ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది వారిని ఘనంగా సత్కరించారు.

## కాంగ్రెస్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవం




**రాజమహేంద్రవరం , పెన్ పవర్, జనవరి 26:**భారతీయ జనతా పార్టీకి జాతీయ జెండాను ఆవిష్కరించే అర్హత లేదని ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్ జహా బేగ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్ముడి పేరును తొలగించాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీసారు. స్థానిక నటరాజ్ థియేటర్ రోడ్డులో ఉన్న నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమర్ జహా బేగ్ పాటు డిసిసి మాజీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి , పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ తదితరులు హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని చట్టాలను చేస్తే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం తిని కూర్చోవడానికి అధికారంలోకి వచ్చి తాము పెట్టిన పథకాల పేర్లను మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి ఎన్నో త్యాగాలు చేసారని కొనియాడారు. . నేడు బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిదాన్ని కూడా మార్చేయాలని చూడటం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీజేపీ కుట్రలు, కుతంత్రాలను గమనించి కాంగ్రెస్ పార్టీని దేశంలో, రాష్ట్రంలో ఆదరించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజవాడ రంగారావు, మోతా శారద, పి.సత్యనారాయణ రాజు, తాడి సూరిబాబు, నల్ల వీర్రాజు, డాక్టర్ రాజశేఖర్, టి. సింధియా రాణి, వాసుపాటి సత్యప్రసాద్, యాళ్ల వీరభద్రరావు, రఫీ, కెవి ఆనంద్ కుమార్, బి. యేసు, బర్రే సుబ్రహ్మణ్యం, ఎస్.జయలలిత తదితరులు పాల్గొన్నారు.

## నాటి స్వాతంత్ర్య వీరుల బాటలో పయనించి దేశసేవలో పునరంకితమవుదాం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట, పెన్ పవర్, జనవరి26;**ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, విశాలమైన రాజ్యాంగంతో, చెక్కుచెదరని విలువలతో నిలిచిన భారతదేశం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక దినమే జనవరి 26 అని ఆయన పేర్కొన్నారు.
సోమవారం వాడపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. దేశభక్తి, త్యాగస్ఫూర్తిని ప్రతిబింబించేలా విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులు, మహనీయుల వేషధారణలో ప్రదర్శించిన కార్యక్రమాలు అత్యంత అభినందనీయమని కొనియాడారు.
స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను హృదయపూర్వకంగా స్మరించుకుని, వారి అడుగుజాడల్లో రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. గాంధీజీ, నెహ్రూజీ, సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు వంటి మహానుభావుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని, వారి బాటలో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వమే మన దేశ ఆత్మ అని, భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ఘనత అని పేర్కొన్నారు. వివిధ మతాలు, జాతులు, కులాలు, భాషలు ఉన్నా మనమంతా ఒక్కటేనని, భారతమాత ముద్దుబిడ్డలమని గుర్తించుకోవాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని, నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులుగా దేశ సేవకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఈ.వో. వెంకట రమణ మూర్తి





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి26;**అమలాపురంలోని శ్రీ జి.ఎం.సి. బాలయోగి స్టేడియంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శ్రీ పళ్ళాలమ్మ అమ్మవారి దేవస్థానం,గ్రూపు దేవస్థానముల కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకట రమణ మూర్తికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ డా. రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ధర్మదాయ దేవదాయ శాఖ దేవస్థానాల పరిపాలన, సేవా కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల అభివృద్ధిలో ఆయన అందించిన విశేష సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, ఆసాదులు, వేదపండితులు ,సిబ్బంది ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## కలెక్టర్ చేతులు మీద అవార్డు అందుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 26:**కాట్రేనికోన మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చెయ్యేరు క్షేత్ర సహాయకుడు(ఎఫ్. ఏ) గా పనిచేస్తున్న గుత్తుల శ్రీరామ్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందు కున్నారు.ప్రజలకు ఉత్తమ సేవలు అందించి నందుకు అయన ఈ అవార్డు అందుకున్నారు.ఉత్తమ సేవా అవార్డు అందుకున్న శ్రీరామ్ ను ఎంపీడీవో రాజేశ్వరరావు, ఏపీవో చంద్ర మోహన్, సర్పంచ్ చెల్లి సురేష్,నడింపల్లి సుబ్బరాజు,ఎంపీటీసీ సభ్యులు,ఉప సర్పంచ్ వార్డుమెంబర్లు,పలువురు నాయకులు సహచర ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ శ్రామికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా సాయికిషోర్



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 26;**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డి.సాయికిషోర్ ఎంపికయ్యారు. 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సాయికిషోర్ ను ఎంపిక చేసింది. ఆలమూరు మండలంలోని పెదపళ్ల ప్రాథమిక వైద్యాధికారిగా పనిచేస్తున్న సాయికిషోర్ అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లా ఉత్తమ వైద్యాధికారి గా అవార్డు అందుకున్న డాక్టర్ సాయి కిషోర్ ను మండలంలోని పలువురు అభినందించారు.

## ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడే

- శైవాగమ పండితులు కాళ్ళకూరి సూరిపండు
- వైభవంగా రథసప్తమి పూజలు



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 26:**మాఘమాసం మొదటి ఆదివారం రథసప్తమి మహా పర్వదినం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు లో మెట్టమీద శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రంలో భక్తులు వెలగల అప్పారెడ్డి దంపతుల యాజమాన్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు కి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక సత్కార పండితుడు, ప్రతిష్టాచార్య సూర్యోపాసకులు అయిన బ్రహ్మశ్రీ కాళ్ళకూరి సూరిపండు శివాచార్య, వారి సహచర బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు.సూర్య మందిరంలో స్వామివారిని వేలాదిమంది దర్శించారు.శ్రీ సత్యసాయి సేవా సమితి, పోలీస్ శాఖ వారు, ఆరోగ్య కేంద్రంవారు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ శైవాగమ పండితులు, ఆలమూరు శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కాళ్ళకూరి సూరిపండు మాట్లాడుతూ మనకు అనునిత్యం కనిపించే ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడే అని ఆయన ఆరాధన వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. మరో భక్తులు గంటా సురేష్, మిత్రబృందం ఆధ్వర్యంలో సుమారు 13వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- ప్రో ఛాన్సలర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి ,26:**ప్రతి విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ సతీష్ రెడ్డి అన్నారు.
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణం లో 77 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. ఎం.బి.శ్రీనివాస్,ప్రో. వైస్ ఛాన్సలర్స్ డా. ఏ.రమేష్,డా. ఎస్.రమాశ్రీ, డా. రవి తంగజన్ పాల్గొని ప్రసంగించారు. వందేమాతరం తో ప్రారంభమైన కార్యక్రమం జెండా వందనం అనంతరం క్యాంపస్ సెక్యూరిటీ సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించారు. ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అని వారి ఆశయ సాధనకు మన దేశాన్ని ప్రపంచ పటంలో అత్యున్నత స్థానంలో నిలపడమే సరైన నివాళి అని విద్యార్థులు,వక్తల ప్రసంగాలు సాగాయి. ముఖ్య అతిథి డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి మాట్లాడుతూ డెబ్బై ఆరేళ్లు . . దాదాపు ఒక జీవితం!!. భారత రాజ్యాంగం ఒక జీవితాన్ని చూసింది.అయినా మన తండ్రులు జీవిత కాలం మన జీవితాలు గడిచిపోతున్నాయి.. భావితరాలు కూడా నడుస్తున్నాయి.. అయినప్పటికీ మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశం అనే మాట్లాడుకుంటున్నాం.. తప్ప అభివృద్ధి చెందిన అని మాత్రం చెప్పలేకపోతున్న,..రాబోయే కాలంలో అయినా మీ అందరి కృషితో అభివృద్ధి చెందిన భారతదేశం అని గర్వముగా చెప్పుకునేలా చేసే బాధ్యత మీ విద్యార్థుల చేతులలో ఉంది అన్నారు.. మన భారతీయులందరూ సగర్వముగా తలయెత్తుకు జీవించేలా మనకు పరిపూర్ణమైన స్వేచ్ఛా,స్వాతంత్రం అందించిన మన దేశనాయకులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశ పురోభివృద్ధికి పాటుపడాలని సోషల్ మీడియా కు బానిస కాకుండా ఉండాలని ప్రో.ఛాన్సలర్ డా.సతీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.వి.ఎస్ కుమార్, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు, హాస్టల్ వార్డెన్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది, విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. అనంతరం మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

## జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఆలమూరు వెటర్నరీ ఏడీఏ డా. ఎల్.అనిత



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 26;**గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అందించే ఉత్తమ సేవా పురస్కారాన్ని ఆలమూరు వెటర్నరీ ఏ డి ఏ డాక్టర్ ఎల్ అనిత అందుకున్నారు. సోమవారం అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, వెటర్నరీ అధికారుల చేతుల మీదుగా ఆమె పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న డాక్టర్ ఎల్ అనితను మండలానికి చెందిన పలువురు అభినందించారు.